# కార్మిక వాడల్లో బీఆర్ఎస్ ప్రచారం



నస్పూర్‌కాలనీలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి దివాకర్‌రావు కోడలు ఉదయశ్రీ

- ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించిన బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు

సీసీసీ నస్పూర్, నవంబర్ 22: నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు సింగరేణి కార్మిక ప్రాంతం నస్పూర్‌కాలనీలో బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నడిపెల్లి దివాకర్‌రావు కోడలు ఉదయశ్రీ హాజరై నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం కొనసాగించారు. కార్మిక కుటుంబాలకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పత్రాలు అందజేస్తూ బీఆర్ఎస్ గెలిస్తే చేపట్టే సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కోలాటాల ప్రదర్శనతో ప్రచారం చేయడం అందరిని ఆకట్టుకుంది. కోల్ బెల్ట్ ప్రాంతంలో బీఆర్ఎస్‌కు మంచి ఆదరణ లభిస్తుందని నడిపెల్లి ఉదయశ్రీ తెలిపారు. సింగరేణి కార్మికులకు సీఎం కేసీఆర్ అనేక హక్కులు, సౌకర్యాలు కల్పించారని వివరించారు. దివాకర్‌రావు ఎమ్మెల్యేగా నస్పూర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని అన్నారు. మున్సిపాలిటీ ప్రజలంతా మరో సారి బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కుర్మిల్ల అన్నపూర్ణ, బండి పద్మ, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు రౌతు రజిత, నాయకులు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, బండి రమేష్, డీకొండ అన్నయ్య, కాశీరావు, గట్టు శ్రీనివాస్, తిరుమల్ రావు, తదితరులు పాల్గొన్నారు.



సీసీసీ నస్పూర్ : కాలనీలో కోలాటాల ప్రదర్శనతో ప్రచారం చేస్తున్న మహిళలు, నాయకులు

**బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ యూత్ సభ్యులు..**

శ్రీరాంపూర్, నవంబర్ 22 : నస్పూర్ ఏరియా 9వ వార్డు శ్రీరాంపూర్ వాటర్ ట్యాంక్ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ సభ్యులు బుధవారం నస్పూర్ చైర్మన్ ఇసంపెల్లి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన యూత్ సభ్యులు ఆన్‌కారి హరీశ్, ఎస్‌కే అబూవాఖర్, తగరం శ్రీనివాస్, పరికిపండ్ల రాకేశ్, రౌతు శ్రీకాంత్, గుంట రాకేశ్, ఇబ్రహీం, దూలం వేణు, శ్రీరాముల అఖిల్, గుండాల గణేశ్, చిరంజీవి, మేకల ఉమేశ్ వారి అనుచరులు 40 మంది బీఆర్ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే దివాకర్‌రావు కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు తమకు సరైన గుర్తింపు ఇవ్వక పోవడం, పార్టీలో గౌరవం లేనందునే బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు యూత్ అధ్యక్షుడు గుమ్మల ప్రవీణ్, లకావత్ వీరన్న పాల్గొన్నారు.

## ముమ్మరంగా తనిఖీలు..



మంచిర్యాల రైల్వేస్టేషన్‌లో తనిఖీ చేస్తున్న సీఐ, ఎస్ఐ, కానిస్టేబుళ్లు

గర్మిళ్ల, నవంబర్ 22: రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జిల్లా కేంద్రంలో బుధవారం పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ప్రశాంతమైన వాతావరణంలో ఫ్రీ అండ్ ఫేర్‌గా ఎన్నికలు నిర్వహించేలాచర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా, హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోకుండా, ఎన్నికలను ప్రభావితం చేసే, ప్రజలను ప్రలోభాలకు గురి చేసే మద్యం, డబ్బు, వస్తువుల అక్రమ రవాణాకు అవకాశం లేకుండా అప్రమత్తంగా ఉన్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలో బస్టాండ్, రైల్వేస్టేషన్స్, లాడ్జీ లను, వాహనాలను ఆకస్మికంగా విస్తృతస్థాయిలో తనిఖీ చేస్తామని రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి అన్నారు. ఎన్నికలు ముగిసే వరకు ఈ తనిఖీలు కొనసాగుతాయని అన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘించి అక్రమ రవాణాకు పాల్పడిన, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నియమావళి అతిక్రమించిన ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



మంచిర్యాలలో లాడ్జిలో తనిఖీ చేస్తున్న పోలీసులు

## నస్పూర్‌లో



సీసీసీనస్పూర్‌లోని లాడ్జిలో తనిఖీ చేస్తున్న ఎస్ఐ రవికుమార్

సీసీసీ నస్పూర్, నవంబర్ 22: సీసీసీ నస్పూర్‌లో పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఎస్ఐ రవికుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది నస్పూర్‌లోని లాడ్జీల్లో తనిఖీలు చేపట్టారు. సీసీసీ కార్నర్ జాతీయ రహదారిపై వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎన్నికలను ప్రభావితం చేసే మద్యం, డబ్బు, వస్తువుల అక్రమ రవాణాకు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన ముందస్తు భద్రత చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎన్నికలు ముగిసే వరకు ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని చెప్పారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నియమాలు అతిక్రమిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన



సూచనలిస్తున్న ఎన్నికల పరిశీలకుడు విశ్వజిత్ దత్త

వేమనపల్లి, నవంబర్ 22 : వేమనపల్లిమండలంలోని నీల్వాయి, కేతనపల్లి, జాజులపేట, సుంపుటం, వేమనపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు విశ్వజిత్ దత్త పరిశీలించారు. సీసీ కెమెరాలు, వెబ్‌కామ్ కోసం ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పోలింగ్ తేదీ, పోలింగ్ సమయాన్ని ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలని, ఓటరు స్లిప్‌లను ఓటర్లందరికీ పంపిణీ చేయాలని ఆదేశించారు. ఓటర్లకు ఇబ్బంది లేకుండా పోలింగ్‌కేంద్రాల వద్ద టెంట్లు, తాగునీరు సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో లక్ష్మయ్య, ఎంపీవో శ్రీపతి బాపురావు, ఎస్ఐ సుబ్బారావు, ప్రధానోపాధ్యాయుడు గిరిధర్‌రెడ్డి, గిర్దవార్ లక్ష్మణ్, రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శి జాఫర్ అలీ, సిరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండో జోనల్ స్థాయి పోటీలకు జిల్లా క్రీడాకారులు



క్రీడాకారులతో ఎస్‌జీఎఫ్ సెక్రటరీ పరిమళ

మంచిర్యాల అర్బన్, నవంబర్ 22 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధ వారం పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో జిల్లా స్థాయి తైక్వాండో పోటీలు నిర్వహించారు. 110 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులు జోనల్ స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఎస్‌జీఎఫ్ సెక్రటరీ పరిమళ వెల్లడించారు. ఈ పోటీలకు జడ్జీలుగా మంద శ్రీనివాస్, శ్రావణ్, అజయ్‌లు వ్యవహరించారు.

**ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు వీరే...**

ఎస్‌జీఎఫ్ తైక్వాండో పోటీల్లో అండర్ 14 బాలుర 23 కిలోల విభాగంలో విఘ్నేశ్ గోల్డ్ మెడల్, 27 కిలోల విభాగంలో టీ రిత్విక్ తేజ, 29 కిలోల విభాగంలో డీ రవితేజ, 32కిలోల విభాగంలో డీ సంజయ్ రాంచరణ్, 35 కిలోల విభాగంలో పీ శ్రీవర్షిత్, 38 కిలోల విభాగంలో ఎం వినయ్, 41 కిలోల విభాగంలో ఎల్ రిషికేశ్, 41+లో ఎం అభిరాం ప్రతిభ కనబర్చారు. అండర్ 14 బాలికలు 26 కిలోల విభాగంలో ఆర్ శ్రీసహస్ర, 29 కిలోల విభాగంలో సీహెచ్ అభినయ, 32 కిలోల విభాగంలో సీహెచ్ అభినయ, 35 కిలోల విభాగంలో సీహెచ్ ఆకాంక్ష, 38 కిలోల విభాగంలో ఎస్ అభినందన, 38+లో ఎన్ శాన్విలు, అండర్ 17 బాలుర 35 కిలోల విభాగంలో ఏ గౌతం వర్మ, 38 కిలోల విభాగంలో ఎస్‌కే మహ్మద్, 41 కిలోల విభాగంలో ఎం సుశాంత్, 45 కిలోల విభాగంలో టీ సూర్యకాంత్, 48 కిలోల విభాగంలో ఎం కార్తిక్, 59 కిలోల విభాగంలో ఎస్ వర్షిత్, 63 కిలోల విభాగంలో ఎస్ మారుతి, 68 కిలోల విభాగంలో జగదీశ్, 73 కిలోల విభాగంలో జీ సాత్విక్, అండర్ 17 బాలికలు 38 కిలోల విభాగంలో డీ శ్రీహర్షిణి, 42 కిలోల విభాగంలో ఎండీ నేహ, 63 కిలోల విభాగంలో అశ్మిత ప్రతిభ చూపారు. వీరు జోనల్ స్థాయి తైక్వాండో పోటీల్లో పాల్గొననున్నారు.

## 8న అయ్యప్ప మహా పడిపూజ

శ్రీరాంపూర్, నవంబర్ 22: కోల్ బెల్ట్ శ్రీరాంపూర్ కాలనీకి చెందిన అయ్యప్ప భక్తులు బుధవారం అయ్యప్పస్వామి మాలాధారణ చేశారు. శ్రీరాంపూర్ ఏరియా అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ అధ్యక్షుడు బొడ్డు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బాస్కర్ల రాజేశం, ఉపాధ్యక్షుడు గుడ్డేటి రామలింగం ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులు గోదావరి పున్యస్నాణం ఆచరించి అయ్యప్ప ఆలయంలో గురుస్వామి చక్రవర్తుల పురుషోత్తమా చార్యలుచే అయ్యప్పమాల ధరించారు.డిసెంబర్ 8న గురువారం శ్రీరాంపూర్ కాలనీ ప్రగతీ స్టేడియంలో కేరళకు చెందిన సంజీవ నంబూద్రి గురుస్వామిచే అయ్యప్ప స్వాముల సామూహిక మహా పడిపూజా, అయ్యప్ప స్వాముల మహా సంగమం నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు బొడ్డు లక్ష్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదరర్శి వంగ శ్రీనివాస్, సీహెచ్ సదానందం, వేణు, కొండాల్‌రెడ్డి, శ్రావణ్, బన్నీ, శేఖర్, బజ్జూరి, సురేందర్, రమేశ్, చందర్, పప్పు, అశోక్ పాల్గొన్నారు



మాలాధారణ స్వీకరించిన స్వాములు

## ఫుడ్ ఫెస్టివల్



ఫుడ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న విద్యార్థులు

మంచిర్యాల అర్బన్, నవంబర్ 22 : పట్టణంలోని శ్రీహర్ష డిగ్రీ కళాశాల ఆవరణలో బుధవారం బీఎస్సీ ఫుడ్‌సైన్స్, న్యూట్రీషన్ విద్యార్థులు వివిధ రకాల వంటకాలతో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ భూమేశ్, ప్రిన్సిపాల్ మనోహర్ రెడ్డి, అనిత ఠాకూర్, శ్రావణి, రజిత, విద్యార్థులు, అధ్యాపకులున్నారు.